APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 08-11-2024 | సంపుటి : 15 | సంచిక : 125 | పేజీలు : 12 | వెల : 5/-



**లేడీ కండక్టర్ ట్వీట్! స్పందించిన సీఎం రేవంత్!**

2లో



**శ్రీకాళహస్తిలో అఘోరి!**

ఆత్మహత్యకు యత్నింపు

2లో

# గాలి మోటర్ గలాటా?



- మంత్రుల మధ్య హెలికాప్టర్ పేచీ
- అవకాశం దక్కక కొందరు మంత్రుల్లో అసంతృప్తి
- సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదుల వెల్లువ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ మంత్రుల మధ్య హెలికాప్టర్ పంచాయతీ ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. సీఎం తో పాటు 11 మంది మంత్రులు దూర ప్రాంతాల పర్యటనకు వెళ్లేందుకు హెలికాప్టర్ ను వినియోగించుకునే అవకాశం ఉంది. అయితే కేవలం కొంతమంది మంత్రులకు మాత్రమే ఆ హెలికాప్టర్ వాడే అవకాశం దక్కుతుండడం, మిగతావారికి అవకాశం దక్కక పోవడం పై కొంతమంది మంత్రులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ముఖ్యమంత్రి పర్యటన లేనప్పుడు ఖాళీగా ఉన్న హెలికాప్టర్ ను మంత్రులు వినియోగించుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కాకపోతే ఒక మంత్రి కాకుండా ఇద్దరు ముగ్గురుమంత్రులు ఉన్నతాధికారులుకలిసి హైదరాబాద్ కు దూరంగా ఉన్న జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావలసి వచ్చినప్పుడు హెలికాప్టర్లు వినియోగించుకునే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే వీటికి సంబంధించి ప్రత్యేకంగా ఏ నిబంధనలు లేవని అధికారులు చెబుతున్నారు. కొన్ని కీలక శాఖలకు సంబంధించి ఆ బాధ్యత నిర్వహిస్తున్న మంత్రులు తరచుగా హెలికాప్టర్ ను వినియోగిస్తున్నారు. దూరప్రాంతాలకే కాకుండా దగ్గరలో ఉన్న జిల్లాలకు హెలికాప్టర్ వినియోగిస్తున్నారు. తరచుగా నలుగురు, ఐదుగురు మంత్రులు మాత్రమే హెలికాప్టర్ ను వినియోగిస్తుండడం మిగతా మంత్రులకు ఆ అవకాశం దక్కకపోవడంతోనే ఇప్పుడు ఈ హెలికాప్టర్ పంచాయతీ తెరపైకి వచ్చింది. సీఎం లేకపోతే మంత్రులు బృందం వెళ్లే ప్రత్యేక సందర్భాల్లో ప్రభుత్వ హెలికాప్టర్ ను ఉపయోగిస్తుంటారని అధికారులు చెబుతున్నారు కానీ కొంతమంది మంత్రులు మాత్రం సాధారణ ప్రభుత్వ కార్యక్రమాలకు, దగ్గరలో ఉన్న జిల్లాకు వెళ్లి హెలికాప్టర్ ను ఉపయోగిస్తున్నారు. మిగతా మంత్రులకు ఇవ్వకపోవడం పైన వివాదం నెలకొంది. కొంత మంది మంత్రులు దూరంలో ఉన్న జిల్లాలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్లాల్సి వచ్చినా, హెలికాప్టర్ ఇవ్వడం లేదని కొంతమందికి మాత్రమే అవకాశం ఇస్తున్నారని , మిగతా వారిపై వివక్ష చూపుతున్నారని ప్రోటోకాల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పైన సీఎం రేవంత్ రెడ్డి కి కొంతమంది మంత్రులు ఫిర్యాదు చేశారట. దీంతో అప్పటి



మిగతా 2వ పేజీలో...

# కేటీఆర్ యాత్రకు క్లియెరెన్స్?





- రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు సిద్ధం
- హరీశ్ దూకుడుతో కేటీఆర్ వెనుకబాటు
- గ్రేటర్‌కే పరిమితమయ్యారన్న విమర్శలు
- రైతు నిరసనల పేరుతో హరీష్ జిల్లాల బాట
- కేసీఆర్ తరువాత ఎవరంటూ చర్చ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర చేసేందుకు సిద్ధం అవుతున్నారని టాక్ నడుస్తుంది. ఓటమి తర్వాత కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమవ్వడంతో పార్టీలో అన్ని తానై వ్యవహరిస్తున్న కేటీఆర్. గ్రేటర్ హైదరాబాద్ కే పరిమితం అవుతున్నారన్న అభిప్రాయం ఉంది. కేటీఆర్ జిల్లా పర్యటనల పైన దృష్టి సారించడం లేదని సొంత పార్టీ నేతలే భావిస్తున్నారు. పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీష్ రావు జిల్లాల పర్యటనలు, కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. రైతు నిరసనల పేరుతో హరీష్ రావు జిల్లా పర్యటనలకు శ్రీకారం చుట్టారు. హరీశ్ దూకుడుతో వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ వెనుక పడిపోతున్నారని చర్చ జరుగుతోంది. డ్యామేజ్‌ను కంట్రోల్ చేయడానికే కేటీఆర్ రైతు నిరసన రాగం ఎత్తుకుని చేవెళ్ళ నియోజకవర్గం లో దీక్ష చేపట్టారంటున్నారు. అయితే పార్టీలో నెంబరు టూ అనిపించుకోవడానికి కేటీఆర్ ప్రదర్శిస్తున్న దూకుడు తాజాగా అభాసుపాలైంది. పిలవని పేరంటానికి వెళ్లినట్లు హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్ల మహాధర్నాకు అటెండ్ అవ్వడానికి కేటీఆర్ రెడీఅవ్వడంపై ఏఐటీయూసీ నేతలు మండిపడుతున్నారు. కేటీఆర్‌ను రమ్మని తాము పిలువలేదన్నారు. రాజకీయ లబ్ది పొందడానికే కేసీఆర్ వచ్చేందేకు ప్రయత్నిస్తున్నారని విమర్శిస్తున్నారు బీఆర్ఎస్‌లో బావబామ్మరుదల మధ్యపోటీ మొదటి నుంచి కొనసాగుతుంది. కేసీఆర్ తరువాత ఎవరు కీలకం కానున్నారనే చర్చ పొలిటికల్ సర్కిల్లో జోరుగా సాగుతుంది. కేసీఅర్ తరువాత బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్, హరీష్‌రావులే కీలకం. హరీశ్ రావుకు జిల్లాల్లో పట్టున్న నేతగా పేరుంటే , వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నటువంటి కేటీఆర్ గ్రేటర్ హైదరాబాద్‌కే పరిమితం అవుతున్నారన్న విమర్శల్ని మూటగట్టుకుంటున్నట్లు ఇలాంటి తరుణంలో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర అంశాన్ని తెరపైకి తెచ్చారు కేటీఆర్. నిజంగా పాదయాత్రకు రెడీ అయితే తమ నేత కూడా యాత్ర చేపడతారని హరీష్‌రావు వర్గీయులు సంకేతాలు ఇస్తున్నారు . కేటీఆర్ ఉత్తర తెలంగాణలో పాదయాత్ర మొదలు పెడితే

మిగతా 2వ పేజీలో...

## తడిగుడ్డతో గొంతు కోశారు

- ఆడబిడ్డలను మోసం చేశారు
- మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు
- పనికిమాలిన పాలన అంటూ ధ్వజం
- ముందుచూపు లేని ముఖ్యమంత్రి
- తెలంగాణ రాష్ట్రం అధోగతిపాలు

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. కొనుగోలు కేంద్రాలు లేక 20 రోజులగా కల్లాల వద్ద రైతులు బాధపడుతున్నారని, హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో పేదలపై సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతాపం చూపిస్తున్నదని గురువారం ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు.


2లో



## మంత్రి పదవి మోక్షం ఎవరికో?

2లో

## కులగణనలో అలాంటి ప్రశ్నలెందుకు?



- సీఎం రేవంత్ సర్కారుపై డీకే అరుణ ఫైర్
- కులగణనకు విరుద్ధంగా ప్రశ్నావళి ఉందని ఆరోపణ
- కులగణన పేరుతో ప్రజల్ని పక్కదారి పట్టించే మోసం

2లో

# ప్రకాశంలో కాంగ్రెస్ ఉనికి ప్రశ్నార్థకం!





- ప్రభుత్వ వైఫల్యాలపై కనిపించని రూట్ మ్యాప్
- షర్మిల ఆదేశాలను బేఖాతరు చేస్తున్న లీడర్లు
- విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనలో కనిపించని సమన్వయకర్తలు
- కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ప్రాధాన్యత లేదంటూ విమర్శలు
- ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 50 మంది కూడా హాజరుకాని వైనం

**బ్యూరో ఇంచార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త :**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల పై అదనంగా విద్యుత్ చార్జీల బాదుడుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో గల విద్యుత్ కార్యాలయాల్లో ముట్టడి పై నిరసన ర్యాలీలు చేపట్టాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. పలుచోట్ల పిసిసి ఆదేశాల మేరకు విస్తృతంగా కార్యక్రమాలను విజయవంతం చేశారు. కానీ ప్రకాశం జిల్లా కేంద్రంలో చేపట్టిన విద్యుత్తు చార్జీల పెంపు నిరసన ర్యాలీ కార్యక్రమంలో సుమారుగా 50 మందిలోపే కాంగ్రెస్ శ్రేణులు కనిపించడం పట్ల అధిష్టానం డేగ కన్నుతో వీక్షణలో తేటతెల్లమైంది. ఈ యొక్క నిరసన ర్యాలీ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు షేక్ సైదా నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. విశేషం ఏమిటంటే వైయస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇందులో నూతన పిసిసి షర్మిల ఆదేశాల మేరకు ఇంచుమించు అన్ని నియోజకవర్గాలలో

మిగతా 2వ పేజీలో...



## అరాచక శక్తులను అడ్డుకోవాలి

ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల వ్యాఖ్యలు

2లో



# రంగంలోకి కేసీఆర్

- యువరక్తంతో నిండనున్న బీఆర్ఎస్
- పూర్తిగా యువ నాయకులకు కీలక పదవులు, భాధ్యతలు
- కొత్త సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కమిటీల ఏర్పాటు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఓటమి తర్వాత మాజీ సీఎం కేసీఆర్ తన ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారు. దీంతో ఆయనపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. అయితే బీఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వానికి సమయం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో త్వరలో కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఇటీవల బీఆర్ఎస్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో 2025 జనవరి నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడటానికి ప్రజల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం కొత్త సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొత్త ఇంచార్జిల నియమించనున్నట్లు తెలుస్తుంది. జనవరి నుంచి



మిగతా 2వ పేజీలో...



# మంత్రి పదవి మోక్షం ఎవరికో?

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంత్రి పదవి కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నేతలు గత కొంతకాలంగా ఎవరికి వారే తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిలు పేరులు తెరపైకి రావడం ఎప్పుడో మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర నుండి ఢిల్లీ హస్తిన దాకా ప్రదక్షిణలు చేస్తున్న నేతల గురించి ఇప్పటికే మెయిన్ స్ట్రీమ్ మీడియా రకరకాల ప్రచారం చేయడం ఒక్కటైతే నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నేతలు దూసుకుపోతున్న వారి సంఖ్య అంతంతమాత్రంగానే ఉంది. రాజకీయాల్లో మార్పు అత్యంత సహజం అన్నట్లుగా అనూహ్యంగా ఇప్పుడు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేరు సైతం అధిష్టానం పరిశీలిస్తేతున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర ఎన్నికల అనంతరం జిల్లాలో ఒకరికి మంత్రి పదవి మోక్షం ఉండనున్నట్లు అందుకోసం మరాఠీ నేలపై సత్తా చాటే దిశగా అడుగులు వేయనున్నారు జిల్లా నేతలు.

# కులగణనలో అలాంటి ప్రశ్నలెందుకు?



**సీఎం రేవంత్ సర్కారుపై డీకే అరుణ ఫైర్**

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణన సర్వే విషయంలో కాంగ్రెస్ సర్కారుపై బీజేపీ ఎంపీ డీకే అరుణ విమర్శలు గుప్పించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా కుల, జనగణన చేస్తామని ప్రభుత్వం చెబుతోందని అయితే, కులగణనకు విరుద్ధంగా ప్రశ్నావళి ఉందని డీకే అరుణ ఆరోపించారు. ఆస్తులు, అప్పులు, భూములు, ఏ పార్టీ అని అడుగుతున్నారు. వ్యక్తిగత ఆస్తుల వివరాలు ప్రభుత్వానికి ఎందుకని డీకే అరుణ ప్రశ్నించారు. ఈ సర్వే దేనికోసమో స్పష్టం చేయాలన్నారు. బీసీ వర్గాలను మోసం చేయడానికే ఈ సర్వే అని విమర్శించారు. ఇచ్చిన హామీల నుంచి తప్పించుకోవడానికే ఈ సర్వే అని ధ్వజమెత్తారు.

**కులగణన పేరుతో పక్కదారి పట్టించే మోసం**

కులగణన పేరుతో ప్రజల్ని పక్కదారి పట్టించడం మోసం చేయడమేనని డీకే అరుణ అన్నారు. బీసీల అభివృద్ధి మీద చిత్తశుద్ధి లేదు. రాజకీయంగా మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన వివరాలు మాత్రమే స్వీకరించాలి. బలవంతంగా వివరాలు స్వీకరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల స్వేచ్ఛను హరిస్తుందన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఎందుకు కులగణన చేయలేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇచ్చే ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెట్టడం సమంజసమా? అని డీకే అరుణ ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటే రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన పేరుతో దోచుకోవడానికి చూస్తున్నారని ఆరోపించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని డీకే అరుణ అన్నారు. డ్రైనేజీ వెళ్లకుండా ముందు మూసీ చుట్టూ రీటైనింగ్ వాల్ కట్టాలని సూచించారు.

**రాష్ట్ర వ్యాప్తంగా ఎల్లుండి నుంచి సర్వే**

ఇదిలావుండగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వేలో తొలి దశ బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రంలో మొదటి రోజు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికార కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు ఈ ప్రక్రియను నవంబర్ 9న ప్రారంభించి నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటగా ఇంటి నంబరు, అందులో నివసించే యజమాని పేరు నమోదు చేసే ప్రక్రియ సాగింది.

**ఒక్కో గణకుడికి 150 నుంచి 175 ఇళ్ల దాకా కేటాయింపు**

ఇందులో ఒక్కో గణకుడికి150 నుంచి 175 ఇళ్ల దాకా కేటాయించగా వారు శుక్రవారం వరకు ఆ వివరాలను నమోదు చేస్తారు. రాష్ట్రంలో మొత్తం ఎన్ని ఇళ్లు ఉన్నాయో, వాటిలో ఎన్ని కుటుంబాలునివాసం ఉంటున్నాయో అనే జాబితా సిద్ధమవుతుంది. అప్పుడు ఆ వివరాలను ఆన్?లైన్?లో నమోదు చేస్తారు. ఈ సమాచారం ఆధారంగా ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబంలోని సభ్యులందరి సమగ్ర వివరాలు సేకరించి నమోదు చేసుకుంటారు.

# శ్రీకాళహస్తిలో అఘోరి హల్‌చల్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ఓ మహిళా అఘోరి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి ఆలయఅధికారులు అనుమతించనందుకు నిరసనగా ఆమె ఈ చర్యకు పాల్పడ్డారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. తెలంగాణలోని సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడిలో దుండగులు విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత మహిళా అఘోరి ముత్యాలమ్మ ఆలయం సందర్శించారు. ఆ తర్వాత నిత్యం ఏదో ఒక ఆలయాన్ని సందర్శిస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. సనాతన ధర్మం కోసం ఆత్మార్పణ చేసుకుంటానని ప్రకటించడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. దీంతో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమవుతుందని పోలీసులు మహిళా అఘోరిని రాష్ట్రంవిడిచి వెళ్లాలని ఆదేశించారు. ఫలితంగా మహారాష్ట్రకు వెళ్లిన అఘోరి అక్కడి ఆలయాలను సందర్శించుకున్నారు. ఈ క్రమంలోనే మహిళా అఘోరి గురువారంఅకస్మాత్తుగా శ్రీకాళహస్తిలో ప్రత్యక్షమయ్యారు. స్వామి వారి దర్శనం కోసం వెళుతుండగా పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహం చెందిన మహిళా అఘోరి. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎట్టిపరిస్థితుల్లోనూ స్వామిని దర్శించుకోకుండా వెళ్లబోనని, అవసరమైతే ఆత్మార్పణ చేసుకుంటానని బెదిరించారు. అయినా పోలీసులు గుడి లోపలికి అనుమతించకపోవడంతో కారు వద్దకు వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకున్నారు. అప్రమత్తమైన పోలీసులు అఘోరిపై నీళ్లు కుమ్మరించారు.

# లేడీ కండక్టర్ ట్వీట్! స్పందించిన సీఎం రేవంత్!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఉచిత బస్సు ప్రయాణాన్ని విద్యార్థినిలు ఎలా ఉపయోగించు కుంటున్నారో తెలిపేలా ఓ మహిళా కండక్టర్ చేసిన ట్వీట్ పై సీఎం రేవంత్ స్పందించారు. ప్రస్తుతం ఈ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఉదయాన్నే పలువురు విద్యార్థినిలు మైదానానికి వెళ్లి ఆడుకునేందుకుఉచితబస్సును వినియోగించుకుంటు న్నట్లు మాధవరపు రమా లక్ష్మీ (టీజీఎస్ ఆర్టీసీ కండక్టర్) ఎక్స్ వేదికగా సీఎం కి మెసేజ్ పెట్టారు. మహాలక్ష్మి పథకం ఆడపిల్లలుచాలాధైర్యంగాముందుకు వెళ్ళడానికి ఉపయోగపడుతుంది. మీకు ధన్యవాదాలు సార్!అంటూ వారు బస్సులో దిగిన ఫోటోను సీఎంతో పంచుకున్నారు. ఈ ట్వీట్‌పై తాజాగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఆడబిడ్డల ఆకాంక్షల ను నెరవేర్చాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చిందని సీఎం పేర్కొన్నారు.

# తడిగుడ్డతో గొంతు కోశారు

- ఆడబిడ్డలను మోసం చేశారు
- మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు
- పనికిమాలిన పాలన అంటూ ధ్వజం
- ముందుచూపు లేని ముఖ్యమంత్రి
- తెలంగాణ రాష్ట్రం అధోగతిపాలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కొనుగోళ్లు లేక కల్లాల వద్దే వడ్లు 20 రోజులుగా అవస్థ పడుతున్న రైతులు. హైడ్రా, మూసీ పేరుతో పేదలపై ప్రతాపంప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ సర్కారు ఏరుదాటాక అన్నట్టుంది సీఎం రేవంత్ తీరు ట్విట్టర్‌లో సెటైర్లతో విరుచుకుపడ్డ కేటీఆర్.



**గడ్డం ఎందుకు వచ్చిందిరా?**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. కొనుగోలు కేంద్రాలు లేక 20 రోజులగా కల్లాల వద్ద రైతులు బాధపడుతున్నారని, హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో పేదలపై సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతాపం చూపిస్తున్నదని గురువారం ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు.
గడ్డం ఎందుకు వచ్చిందిరా అంటే మేనమామ పోలిక అన్నట్లుంది. తడిగుడ్డతో గొంతు కోయడం అంటే ఏంటో అనుకున్నాం. కొనుగోళ్లు లేక తడుస్తున్న ఈ ధాన్యం చూస్తుంటే తెలుస్తుంది. కళ్లు కాయలు కాసేలా ఎదురుచూడడం అంటే ఏంటో అనుకున్నాం.కల్లాల వద్ద 20 రోజులు గా రైతన్నలు పడుతున్న బాధలు చూస్తే తెలుస్తుంది. మీసాలెందుకు రాలేదురా అంటే మేనత్త సాలు అని, గడ్డం ఎందుకు వచ్చిందిరా అంటే మేనమామ పోలిక అంటే ఏంటో అనుకున్నాం.రుణమాఫీరైతుభరోసా ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి కింద లక్ష 116, తులం బంగారం అడిగితే కాంగ్రెస్ నేతలు చెబుతున్న సాకులు చూస్తుంటే అర్థం అవుతుంది అని కేటీఆర్? ట్విట్టర్?లో పేర్కొన్నారు.

**ఏరు దాటాక బోడ మల్లన్న**

అందితే జుట్టు అందకపోతే కాళ్లు అంటే ఏమో అనుకున్నాం. ఓట్ల కోసం నాడు నిరుద్యోగుల కాళ్లు పట్టుకుని, నేడు వారి మీద నిర్దాక్షిణ్యంగా లాఠీఛార్జ్ చేస్తుంటే అర్థం అవుతుంది. సుఖం వస్తే మొకం కడగడానికి తీరిక లేదంటే ఏమో అనుకున్నాం. పది నెలల పాలనలో సీఎం, మంత్రుల 25కు పైగా ఢిల్లీ, 26కు పైగా విదేశీ పర్యటనలు చూస్తే అర్థమవుతుంది. తేలుకు పెత్తనం ఇస్తే తెల్లవార్లు కుట్టిందంటే ఏమో అనుకున్నాం.. హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో పేదలపై ప్రభుత్వ ప్రతాపం చూస్తుంటే అర్థం అవుతుంది. ఏరు దాటే వరకు ఓడ మల్లన్న ఏరు దాటిన తరువాత బోడ మల్లన్న అంటే ఏమో అనుకున్నాం. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్నిచూస్తే అర్థమవుతుంది అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

**మీసాలెందుకు రాలేదురా?**

తడిగుడ్డతో గొంతు కోయడం అంటే ఏంటో అనుకున్నాం కొనుగోళ్లు లేక తడుస్తున్న ఈ ధాన్యం చూస్తుంటే తెలుస్తుంది కళ్లు కాయలు కాసేలా ఎదురుచూడడం అంటే ఏంటో? అనుకున్నాం కల్లాల వద్ద 20 రోజులుగా రైతన్నలు పడుతున్న బాధలు చూస్తే తెలుస్తుంది మీసాలెందుకు రాలేదురా? అంటే మేనత్త సాలు అని, గడ్డం ఎందుకు? వచ్చిందిరా అంటే మేనమామ పోలిక ఈ మార్పు మాకొద్దు!ఇదో పనికి మాలిన పాలన. పల్లె ప్రగతి లేదు పట్టణ ప్రగతి లేదు పట్టించుకునే వారు లేక పట్టణాల విలవి లకాంగ్రెస్ సర్కారును కూకటివేళ్లతో పెకిలించాల్సిందే ట్విట్టర్‌లో విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేత కేటీఆర్

**పనికిమాలిన పాలనలో...**

కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమంతో రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయి. తెలంగాణ తొలి పాలకుడి ఆశయాలను రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ నీరుగార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ పనికిమాలిన పాలనలో పల్లె ప్రగతి లేదు.పట్టణ ప్రగతి లేదని ట్విట్టర్‌లో విమర్శించారు. ముందుచూపు లేని ముఖ్యమంత్రితో రాష్ట్రానికే అతీగతీ లేదని దుయ్యబట్టారు.

**ఒకప్పుడు పల్లె కన్నీరు.. ఇప్పుడు పట్టణాలు..**

పల్లె ప్రగతి వల్ల మొన్నటి దాకా మురిసిన పల్లెలు నేడు మురికి కూపాలను తలపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ ప్రగతితో పరుగులు తీసిన పట్టణాలు, నేడు సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయని ఫైరయ్యారు. ఒకప్పుడు పల్లె కన్నీరు పెడుతోంది అని పాడుకున్నాం. ఇప్పుడు పట్టణాలు విలవిలలాడు తున్న దుస్థితితో బాధపడే పరిస్థితి దాపురించిందని కేటీఆర్ విమర్శించారు.ఈ మార్పు మాకొద్దనే నినాదం మొదలైందని, కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలించే రోజు దగ్గర పడిందని ఎక్స్ వేదికగా చెప్పారు.

**ముందుచూపు లేని ముఖ్యమంత్రి..**

ముందుచూపు లేని ముఖ్యమంత్రితో రాష్ట్రానికే అతీగతీ లేదు పల్లె ప్రగతి వల్ల మొన్నటి దాకా మురిసిన పల్లెలు నేడు మురికి కూపాలను తలపిస్తున్నాయి. పట్టణ ప్రగతి తో పరుగులు తీసిన పట్టణాలునేడు సమస్యలకు నిలయాలుగా మారిపోయాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రకాశంలో కాంగ్రెస్ ఉనికి ప్రశ్నార్థకం!

మొదటిపేజీ తరువాయి..
అసెంబ్లీ అభ్యర్థులకు, లోక్ సభ అభ్యర్థులకు బీఫాంలో అందజేయడం జరిగింది.ఇందులో భాగంగానే ప్రకాశంజిల్లాలో కూడా ఎర్రగొండపాలెం నుండి బూదాల అజితారావుకు,మార్కాపురం నుండి జావిద్ అన్వర్ కు,దర్శి నుండి కొండారెడ్డికి, కనిగిరి నుండి సుబ్బారెడ్డికి,గిద్దలూరు నుండి పగడాల రంగస్వామికి,కొండేపి నుండి సుధాకర్ కు, ఒంగోలు నుండి నాగలక్ష్మి కి, సంతనూతల పాడు నుండి విజేష్ రాజ్ కు, మరియు ఒంగోలు పార్లమెంటు నుండి ఈధా సుధాకర్ రెడ్డి అనువారు ఎన్నికల్లో పాల్గొని పోటీ చేసి ఓటమిపాలయ్యారు.అనాటి నుండి ఈనాటి వరకు అధిష్టానం సరైన కసరత్తులు ప్రారంభించక, ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులతో ముఖాముఖిగా స్వయంగా కలుసుకొని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి ప్రధాన కారణాలను అన్వేషించే నాటి నాయకత్వం ప్రస్తుత కాంగ్రెస్కు చాలా అవసరం అంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాపోతున్నారు.ఇకపోతే పిసిసి ఆదేశాల మేరకు నిర్వహించమన్న కార్యక్రమాలకే అభ్యర్థులందరూ మాకేం సంబంధం..అన్న మాదిరిగా నేటికీ దూరంగా ఉంటున్నారు.ఎన్నికల్లో గెలుపోటములు సర్వసాధారణం..నేటి పిసిసి అధిష్టానం దృష్టిలో ఓటమి పాల అవ్వడం వాళ్లు చేసుకున్న పాపమా.. అట్లయితే వైయస్ షర్మిల కూడా కడప పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసి ఘోర పరాజయాన్ని చవిచూశారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో..?మరెన్నో..? దీంతో షర్మిల చేసేదేమీ లేక..పార్టీలో నూతన నాయకత్వం నింపాలన్న ఉద్దేశంతో ఒంటెద్దు పోకడకు పోయి.. కాంగ్రెస్ పార్టీలో కనీసం ప్రోటో కాల్ కూడా పాటించకుండా నేరుగా ఒక నియంతలాగా ఎవరికి పడితే వాళ్లకు సీనియార్టీ లేకుండానే,ఎటువంటి రాజకీయ అనుభవం లేని వాళ్లకు అధిక శాతం రాష్ట్రస్థాయి పదవులను అప్పగించడం పట్ల సంపూర్ణంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అగ్రనాయకత్వం వైయస్ షర్మిలకు సహకరించడం మానేశారు అన్న విషయం కుండ బద్దలు కొట్టినట్టుగా నేడు జరుగుతున్న అడపదడపా కార్యక్రమాలలో అల్లరి చిల్లరిగా పాల్గొని ఆకతాయిలను చూస్తుంటేనే ఇట్టే అర్థం అయిపోతుంది.ఇందుకు నిదర్శనం ప్రకాశం జిల్లాలో మొత్తం ఏడు నియోజకవర్గాలు ఉండగా,ఈ



ఏడు నియోజకవర్గాలకు ఇప్పటికే ఐదుగురుని సమన్వయకర్తలను ప్రకటించడం జరిగింది.ఈ ఐదుగురిలో కూడా ఇద్దరు మాత్రమే ఇచ్చిన పదవులను వారి నియోజకవర్గాలలో కాంగ్రెస్ శ్రేణులను కలుపుకొని ప్రెస్ మీట్ ల ద్వారా పరిచయం చేసుకోవడం జరిగింది. మిగిలిన ముగ్గురు పరిస్థితి నేటికీ అగమ్య గోచరంగానే ఏడ్చింది.కనీసం నిన్న జరిగిన జిల్లా విద్యుత్తు నిరసన ర్యాలీకి ముందు నుండే జిల్లా అధ్యక్షులు అన్ని తన భుజస్కందాల మీద వేసుకొని ఆయనే దగ్గరుండి మరి బ్యానర్లు వేయిస్తూ,అన్ని తానే చూసుకుంటూ ఈ యొక్క కార్యక్రమానికి అహర్నిశలు శ్రమిస్తూ మామా మియా అనిపించారు.ఈ నిరసన ర్యాలీ కార్యక్రమం చివర్లో మరికొందరు సమన్వయకర్తలు మేము కూడా పాల్గొన్నాం అంటూ ఫోటోలకు ఫోజులు ఇవ్వడం సిగ్గుచేటుగా భావిస్తున్నట్లుగా కాంగ్రెస్ సీనియర్ నేతలు కొందరు ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళ కాంగ్రెస్ నాయకులకు కనీస గౌరవం కూడా ఇవ్వకుండా కార్యక్రమానికి ఒక మూలన వారిని కేటాయించడం దారుణమైన విషయం.సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగానికి జిల్లా అధ్యక్షురాలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేటికీ ఒక్క గది కూడా కేటాయించకపోవడంతోనే ఇట్టే అర్థమయిపోతుంది కాంగ్రెస్ పార్టీలో మహిళకు స్థానం లేదని..?ఆ మహిళలు అంటూ కసుబుసు అనుకుంటూ వెనతిరగడం జరిగింది.ఇప్పటికైనా రాష్ట్ర అధిష్టానం వర్గ పోరును పెంచకుండా,ప్రతి నియోజకవర్గంలో పిసిసి అధ్యక్షురాలు పర్యటించి ప్రతి గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు.

# రంగంలోకి కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..
ప్రారంభమయ్యే కొత్త కమిటీల్లో ఈ సారి పూర్తిగా యువ నాయకులకు కీలక పదవులు, భాధ్యతలు ఇవ్వనున్నట్లు సమాచారం అందుతుంది. ఇదిలా ఉంటే రాష్ట్రంలో కులగణన (సమగ్ర కుటుంబ సర్వే) పూర్తయిన వెంటనే సర్వే ఆధారంగా చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్న విషయం తెలిసిందే!

# గాలిమోటర్ గలాటా!

మొదటిపేజీ తరువాయి..
నుంచి తరచుగా హెలికాప్టర్ ఉపయోగించే కొంతమంది మంత్రులు సైతం రోడ్డు మార్గంలనే వెళ్తున్నారట. ఈ హెలికాప్టర్ పంచాయతీ పెరగకుండా మొత్తంమంత్రులందరికి ఆ అవకాశం లేకుండా చేసి ఈ వివాదం మరింత ముదరకుండా రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారట.



# అరాచక శక్తులను అడ్డుకోవాలి

**ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల వ్యాఖ్యలు**

**నీలగిరివార్త- ఏపీ బ్యూరో :**
అరాచక పోస్టులు పెట్టే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నా అంతు చూడాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాం. మరోసారి సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడాలంటే భయపడేలా అనునిత్యం చర్యలు కొనసాగాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం” అని ఎక్స్ లో పోస్టు పెట్టారు షర్మిల. కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తనను ఉద్దేశించి కొందరు వ్యక్తులు పోస్టులు పెడుతున్నారని వైఎస్ షర్మిల తెలిపారు. తనను దూషిస్తూ, అసభ్యకరంగా, అభ్యంతకరమైన పోస్టులు పెడుతున్నారని వాపోయారు. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న ప్రచారంపై షర్మిల తీవ్రంగా స్పందించారు. ఈ ఇష్యూని చాలా సీరియస్ గా తీసుకున్నారు షర్మిల. ఈ క్రమంలో సోషలో మీడియాలో మహిళలను ఉద్దేశించి అసభ్యకర పోస్టులు పెట్టే సైకోల అంతు చూడాల్సిన అవసరం ఉందంటూ చంద్రబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు షర్మిల.

# కేటీఆర్ యాత్రకు క్లియెరెన్స్?

మొదటిపేజీ తరువాయి..
దక్షిణ తెలంగాణ నుంచి హరీష్ రావు పాదయాత్ర స్టార్ట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా కేసీఆర్ ఏదో ఒక నిర్ణయం తీసుకునే దాక ఇద్దరు నేతల మద్య పోటీ ఇలానే కొనసాగే అవకాశం ఉందంటున్నారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీదే అధికారం మళ్ళీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్, హరీష్ రావు పదేపదే చెప్తున్నారు. అయితే కేసీఆర్ ఆరోగ్య రీత్యా ఆయన ఫాం హౌస్ కే పరిమితం అవుతున్నారని, ముమ్మందు కూడా అదే పరిస్థితి ఉండవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. దాంతో రానున్న రోజుల్లో గులాబీబాస్ తన రాజకీయ వారసత్వాన్ని ఎవరికి కట్టబెడతారన్న చర్చ నడుస్తుది. ఒకవైపు మేనల్లుడు, మరోవైపు కొడుకు ఈ ఇద్దరు నేతల్లో ఎవరికో ఒకరికి పార్టీ పగ్గాలు ఇవ్వాలి కాబట్టి ఆయన కొడుకు



వైపే మొగ్గు చూపే అవకాశం ఉందంటున్నారు. ఒకవేళ అదే జరిగితే హరీష్ రావు తీసుకునే నిర్ణయం పైన ఉత్కంఠ నెలకొంది. కేసీఆర్ మాటను తూచ తప్పకుండా పాటిస్తాను అని చెప్పే హరీష్ రావు ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటారా అనేది అనేది చర్చనీయాంశంగా మారిందిఇలాంటి పరిస్థితుల్లో అసలు కేటీఆర్ పాదయాత్రకు కేసీఆర్ క్లియరెన్స్ ఇస్తారా? ఇచ్చి లేనిపోనితలనొప్పి కొనితెచ్చుకునే అవకాశం ఇస్తారా?తేలాల్సి ఉంది. తండ్రి అనుమతితో కేటీఆర్ పాదయాత్ర మొదలుపెడితే రాష్ట్రంలో రెండో మూల నుంచి హరీష్‌రావు పాదయాత్ర కూడా ప్రారంభం అవ్వడం ఖాయమన్న అభిప్రాయం ఉంది. అలా జరక్కుండా ఉండాలంటే కేటీఆర్ పాదయాత్రకు కేసీఆర్ రూట్ క్లియరెన్స్ ఇచ్చి హరీష్ రావుకి వ్యూహాత్మకంగా వేరే బాధ్యతలు కట్టబెట్టే అవకాశముందంటున్నారు. మరి చూడాలి బావబామ్మరుదుల ఆధిపత్య పోరు ఎటు నుంచి.ఎటు దారితీస్తుందోనన్న విశయం చర్చనీయాంశంగా మారిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం
8-11-2024




## చింతల అగ్రహారం గ్రామంలో సీజనల్ డిసీజెస్ అవగాహన కార్యక్రమం





పెద్ద దోర్నాల  నీలగిరి వార్త. నవంబర్ 7.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు దోర్నాల సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలోసీజనల్, డి సి జేస్ అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి సిహెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల. ఇజ్రాయేలు, మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి శరీరంలో ఏ భాగాన కూడా సోకవచ్చు అని అన్నారు, దీన్ని ప్రాథమిక దశలోతెలుసుకొని మందులు వాడిన ఎడలనివారణ సాధ్యమనిప్రజలకు తెలియజేశారు,.మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధి, బోదకాలు వ్యాధులు రాకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. నీటి నిల్వ లేకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. దోమలు కొట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశామన్నారు , ఉచిత మందులు పంపిణీ చేశామన్నారు . కూలర్లు, ఫ్రిజ్లు, టైర్లు, కొబ్బరి బొండాలలో, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.కాచి చల్లార్చిన వడబోసిన నీరును త్రాగాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఎంఎల్. హెచ్. పి. దివ్యవాణి, ఆశలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి, పట్టాలు మంజూరు చేయాలి,

తాసిల్దార్‌కు వినతి పత్రం



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త నవంబర్ 7.

ప్రకాశం జిల్ల, పెద్ద దోర్నాల మండలం, ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని పెద్ద దోర్నాల మండల సిపిఎం పార్టీ నాయకులు దుర్గంపూడి. తిరుపతి రెడ్డి దోర్నాల తాసిల్దార్‌కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. సుందరయ్య కాలనీలో కర్నూలు జిల్లా, నంద్యాల, ఆత్మకూర్, తదితర ప్రాంతాల వారు నివాసముంటున్నారు. వీరు స్థానికేతరులు. సుందరయ్య కాలనీలో సుమారు80 ప్లాట్లు ఉన్నవి. ఈ ప్లాట్ల పట్టాలను రద్దుచేసి, స్థానికేతరులకు, దోర్నాల మండలానికి చెందిన ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, వినతి పత్రంలో పేర్కొన్నారు.కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి విచారణ చేపట్టి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారి ఇళ్ల పట్టాలు రద్దుచేసి, స్థానికులకే ఇవ్వాలని సిపిఎం పార్టీ నాయకులు దుగ్గంపూడి తిరుపతిరెడ్డి, అధికారులను కోరారు.

## దోర్నాల విద్యార్థులకు ఎం.బి.బి.ఎస్.లో సీట్లు.



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త  నవంబర్ 7.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం నాకు చెందిన ఇద్దరు విద్యార్థులకు నీట్ లో తమ ప్రతిభను కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు ఎం.బి.బి.ఎస్. సీట్లకు ఎంపికయ్యారు. పెద్ద దోర్నాల మండలం, కడప రాజు పల్లె గ్రామం విశ్వబ్రాహ్మణ కులమునకు చెందిన, పసుమర్తి. జయంత్ నీట్ లో565 మార్పులు సాధించా డు. పసుమర్తి. జయంత్ కుగుంటూరు కాటూరి మెడికల్ కళాశాలలో ఎం.బి.బి.ఎస్. సీటు లభించింది. పెద్ద దోర్నాల మండలం గంటవాని పల్లె గ్రామానికి చెందిన పర్శపు. నాగ ప్రణయ నీట్ లో605 మార్కులు సాధించి,విజయనగరం మహా రాజా ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ కళాశాలలో ఎం.బీ.బీ.ఎస్. సీటు దక్కించుకుంది. విద్యార్థి, విద్యార్థినీల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,బంధుమిత్రులు అభినందించారు.

## పత్తి మార్కెట్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 7:

గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని పత్తి మార్కెట్ యార్డ్ నందు క్రయ విక్రయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. పత్తి అమ్మకం నిమిత్తం రైతులు మార్కెట్ యార్డ్ కు తీసుకుని వచ్చిన పత్తి బస్తాల తేమ శాతం నిర్ధారించే మాయిశ్చర్ మీటర్ల ద్వారా తేమను పరిశీలించి, ధరల వ్యత్యాసాలను పరిశీలించి రైతులకు అధిక ధర పొందుటకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న సౌకర్యాలను తెలుసుకుని మార్కెట్ యార్డ్ కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టాలని మార్కెట్ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త



కొండమల్లెపల్లిమండల పరిధిలోని పెండ్లీపాకల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, వరి ధాన్యం సేకరణ రికార్డును పరిశీలిం చి,రైతు లకు గిట్టుబాటు ధర కల్పించాలని అధికారులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశించారు. గురువారం కొండమల్లేపల్లి మండలంలోధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయిని మాధవ రెడ్డి, కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీదర్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, జడ్పీటిసి సలహాదారుడు యుగంధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి ఎంపీపీ బిక్కు నాయక్,మాజి సర్పంచులు పాప నాయక్, దొండేటి మల్లా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య, యువ నాయకులు సుభాష్ నాయక్, కేతావత్ నాయక్, హేమ్లా నాయక్, ఏఈఓ ,డి టి సి ఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ కేసును చేధించి మహిళను సురక్షితంగా ఇంటికి చేర్చిన పోలీసులు

స్పెషల్ టీం ఏర్పాటు చేసి మహారాష్ట్ర లో ఇద్దరు కిడ్నాపర్స్ అరెస్ట్ చేసిన వేములవాడ పోలీసులు

వివరాలు వెల్లడించిన వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ పరిధిలోని కోడిముంజ ఆర్%ఌ% ఆర్ కాలానికి చెందిన పల్లపు శ్రీను వెంకటేష్ మరియు మహా రాష్ట్రకు చెందిన లాలు నాగోరావ్ దయారంగలోడ్ మరియు మరి కొంతమంది వ్యక్తులు కూలి పనులు చేయడానికి లేబర్ల కోసం ఒప్పందం చేసుకొని లాలు నాగోరావ్ దయారంగ లోడ్ వద్ద పల్లపు శ్రీను డబ్బులు తీసుకొని లేబర్లను పంపకుండా వారి మధ్యలో లేబర్లకు సంబంధించి డబ్బులు విషయంలో గొడవలు రావడంతో పల్లపు శ్రీను వద్ద ఎలాగైనా డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశ్యంతో లాలూ నాగోరావ్ దయారంగ లోడ్ అతని భార్య పంచతుల మరో నలుగురు వ్యక్తులు కోడిముంజకు నిన్నటి రోజున చేరుకొగా ఇంటి వద్ద పల్లపు శ్రీను లేకపోవడంతో అతని తల్లి అయిన భీమాబాయి ని కిడ్నాప్ చేసి మహారాష్ట్రలోని నాందేడ్ కు తీసుకెళ్లారు. భీమా బాయి మనమడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రెండు బృందాలు నాందేడ్ కు వెళ్లడం జరిగింది అక్కడ పోలీసులు సహకారంతో ఇద్దరు నిందుతులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించడాం జరిగిందని మరో నలుగురు పరారీలో ఉన్నట్లు సిఐ పేర్కొన్నారు 24 గంటల్లో కిడ్నప్ కేసును ఛేదించి మహిళను సురక్షితంగా ఇంటికి చేర్చిన వేములవాడ పట్టణ పోలీస్ వారిని అభినందించిన జిల్లా ఎస్పీ.

## రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం...

- రక్తదానానికి యువకులు ముందుకు రావాలి.
- కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో కామారెడ్డి పురపాలక సంఘం,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఈ శుక్రవారం కామారెడ్డి ఎ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రక్తదాతలు వచ్చి రక్తదానం చేయాలని,రక్తం సకాలంలో దొరక కపోవడంతో చిన్నారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతు న్నారని వారికి కావలసిన రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉందని,20 రోజులకు ఒక యూనిట్ రక్తము తలసేమియా చిన్నారులకు జీవితాంతం అవసరం ఉంటుందని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.




ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడా నికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ రావడం జరుగుతుందని,యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు.రక్తదానం చేయాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.



ఈ సమావేశంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణలు, కొడిశాల శివకుమార్ పాల్గొనడం జరిగింది.

## ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ స్తంభం

పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డు జయశంకర్ కాలనీలో పక్కన ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఒకవైపుకు వంగిపోయి ఉన్న విద్యుత్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు బిల్లులు వసూలు చేయ డంపై ఉన్న శ్రద్ధ చెడిపోతున్న విద్యుత్ స్తంభాలను సరి చేయడంలో లేదని అంటున్నారు. ఈ మధ్య విద్యుత్ శాఖ గత ఆరు నెలల క్రితం వాడిన బిల్లులు సైతం ప్రస్తుత నెలలో ఆఫ్టర్ బిల్ అని జమ చేస్తున్నారనీ పలు వురు పేర్కొంటున్నారు. ఆ స్తంభం పడిపోయి విద్యుత్ కు అంతరాయం కలిగితే తాము ఇబ్బందులకు గురి అవుతామని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని జయశంకర్ కాలనీవాసులు కోరుతున్నారు.



## బీజేపీ రాష్ట్ర స్థాయి సంస్థాగత ఎన్నికల కార్యశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రాజరాజేశ్వరి గార్డెన్స్‌లో నిర్వహించిన బీజేపీ రాష్ట్ర స్థాయి సంస్థాగత ఎన్నికల కార్యశాలలో పాల్గొన్న కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డిమరియు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారమరియుజిల్లానాయకులుపాల్గొనడం జరిగింది.



## ఈఎంటి నియామకాలకు ఆహ్వానం

**జహీరాబాద్ నీలగిరి వార్త 07:**
ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు అనగా ఈఎంటి ఉద్యోగాలకు ఉద్యోగాలు నియామకాల కోసం ఈనెల 09 న (శనివారం) ఇంటర్వ్యూలు జరగనున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా అయిన ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోని 108 ఆఫీసులో కార్యాలయంలో జరగబడును ఈఎంటి పది పోస్టులకు గాను కనీస అర్హత అయిన బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ లైఫ్ సైన్స్, జీఎన్ఎమ్, బీఎస్సీ, ఎమ్మెల్సీ డిఎంఎల్టి, బి ఫార్మసీ అర్హత గల అభ్యర్థులు హాజరు కాగలరు వయస్సు 20 నుంచి 35 సంవత్సరాల వరకు ఉండాలని తెలిపారు.

## సమగ్ర కుల గణన సర్వేను పరిశీలించిన మంత్రి పొన్నం





**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:**
హనుమకొండ జిల్లా గురువారం రోజున జరిగే సమగ్ర కులగలన ఎనిమార్ రిటర్న్ పేరుతో ఉన్న స్టిక్కరింగ్ను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు కుల గణన పై ప్రజలు అధికారులకు సమగ్ర వివరణలు ఇవ్వాలని సమాచారం గోప్యతగా ఉంటుందని స్థానికులకు మంత్రి సూచించారు అనంతరం సమీపంలోని పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటిస్తూ విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు గట్ల నర్సింగాపూర్ సంతాలో కూరగాయలు అమ్ముతున్న వ్యాపారులతో మహిళలతో వ్యాపారం ఎలా సాగుతుందని ఆరా తీశారు గ్రామంలో వీధులలో మంత్రి పొన్నం తిరుగుతూ ప్రజలను ఆప్యాయతయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 8**
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పగిండ్ల ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అవిలమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ ఐలమ్మ కుటుంబానికి మరియు కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు వాళ్లకు రమేష్ మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కేజీల సన్న బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అచ్చ లక్ష్మయ్య గ్రామ ఉపాధ్యక్షులు మందుల వెంకన్న భూతం వెంకన్న (చలం) వల్లపు అవిలయ్య గజ్జి యాకయ్య భూతం లింగయ్య (బి ఎల్) మూరగుండ్ల వీరయ్య పాత లింగయ్య ఒగ్రె లింగయ్య పాక రవి మల్యాల భరత్ బత్తుల ఏసోబు రాంపాక వెంకన్న రాంపాక పురుషోత్తం రాంపాక రవి రాంపాక ఉప్పలయ్య రాంపాక వెంకన్న వంగూరి పుల్లయ్య పాశం చంటి ఒగ్రె ఉమేష్ పోతరాజు మహేష్ నలమాస సతీష్ కన్నె ఏక స్వామి గౌడ్ జక్కి కోటేష్ బరపటి ఉపేందర్ మేడుదుల మహేష్ పోతరాజు అశోక్ ఖట్కోజు శివ యోగి పగిండ్ల లింగయ్య రాములు ఉప్పలయ్య లక్ష్మయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 8**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో గురువారం సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మాజీ వార్డ్ మెంబర్ రాంపాక అబ్బయ్య తల్లి సోమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సోమక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ సోమక్క కుటుంబానికి మరియు కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ 1 క్వింటా సన్న బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అచ్చ లక్ష్మయ్య మద్దిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుల వెంకన్న భూతం వెంకన్న (చలం) వల్లపు అవిలయ్య గజ్జి యాకయ్య భూతం లింగయ్య లింగయ్య (బిఎల్) మూరగుండ్ల వీరయ్య పాక లింగయ్య ఒగ్రె లింగయ్య పాక రవి మల్యాల భరత్ బత్తుల ఏసోబు రాంపాక వెంకన్న రాంపాక పురుషోత్తం రాంపాక రవి రాంపాక ఉప్పలయ్య రాంపాక వెంకన్న వంగూరి పుల్లయ్య ఒగ్రె ఉమేష్ పాశం చంటి పోతరాజు మహేష్ నలమాస సతీష్ కన్నె ఏక స్వామి స్వామి గౌడ్ జక్కి కోటేష్ బరపటి ఉపేందర్ మే డుదుల మహేష్ పోతరాజు అశోక్ రాంపాక ఉప్పలయ్య కటుకోజు శివ యోగి కోతి వెంకటయ్య ఉయ్యాల హుస్సేన్ రాంబాబు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సెట్విన్ కేంద్రాలను అన్ని జిల్లాలకు విస్తరింపచేస్తాం

**జహీరాబాద్ నీలగిరి వార్త 07:**
తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చెర్మన్గా ఎన్. గిరిధర్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసిన తర్వాత సెట్విన్ కేంద్రాలను జంట నగరాలకే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరింప చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నారని సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల రావు అన్నారు. జహీరాబాద్ పట్టణములోని ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నూతన సెట్విన్ కేంద్రాలను మొదటి ఫేస్ లో 5 కేంద్రాలను ప్రారంభిస్తున్నామని అందులో మొదటిగా జహీరాబాద్ కొన్ని కోర్సులతో ఈ నెల 25న శిక్షణ కేంద్రాని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సెట్విన్ కేంద్రంలో బోధించుటకు 5మంది ఫ్యాకల్టీ అవసరముందని, డిగ్రీ పాసై, ఎదో ఒక కోర్స్‌లో డిప్లొమా యున్న 20-30 సంవత్సరాలలోపు ఉన్నవారు అర్హులు అని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 15నుండి 20 వేల నెలసరి జీత బత్యాలు ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ సాయం



త్రం వరకు తమ తమ విద్యార్హత సర్టిఫికెట్లు, అనుభవం యున్న సర్టిఫికెట్స్ జత చేసి ఒక అప్లికేషన్ రూపంలో ఎంపీడీఓ ఆఫీస్, జహీరాబాద్‌కు పంపించవలసినదిగా వారు తెలిపారు. వారికి ఈ నెల 18,19 తేదీలలో ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేస్తామని తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల మండల కన్వీనర్‌గా గొర్రె మహేందర్



**ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సాతురి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎల్కతుర్తి మండలం లోని అన్ని గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల ను ఏకం చేసే కోసం ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకుల పాల్గొనగా రాబోయే రోజులలో మండలంలో అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా అన్యాయాలకు గురవుతున్న కులాలకు ఒక సదస్సుగా ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో సమస్యల పైన హక్కుల పైన పోరాటం చేస్తూ సాధించుకొనుటకు మండల కన్వీనర్లను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సాతురి వెంకన్న మండల కన్వీనర్లను గా గొర్రె మహేందర్ అంబాల రవీందర్ ను కో కన్వీనర్ కుక్కల రాజు మేకల చేరాలు రేణిగుంట్ల సాంబయ్య ను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను ఏకం చేస్తూ ఈ కమిటీ కొనసాగుతుందని అన్ని గ్రామాలలో కమిటీల నియామకం జరిగిన తర్వాత మండల పార్టీ కమిటీని నియమిస్తామని అన్ని గ్రామాల్లోని ప్రజలు ప్రస్తుత కమిటీకి సహకరించాలని మండలంలోని ప్రజలను కోరాగా ఈ సందర్భంగా గొర్రె మహేందర్ మండల కన్వీనర్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతను క్రమశిక్షణతో పార్టీలకతీతంగా పనిచేస్తూ మండలంలోని ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తానని హక్కులను సాధించే విషయంలో ఎటువంటి రాజి లేకుండా పార్టీలకతీతంగా పోరాటం చేస్తూ హక్కులను సాధించుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ తూముల సదానందం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మేకల చేరాలు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద రాజు మాదిగ బండారి సురేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ గద్దల సుకుమార్ మాదిగ రేణిగుంట్ల సాంబయ్య ములుగురి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల జీవితాలతో చెలగాటం



### మెదక్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు జఫీరుద్దీన్‌కు శాలువాతో సత్కారం

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి: నవంబర్ 06:**
రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని వారికి ఉపాధిలేక అవస్థలు పడుతున్నారని ఆటో జేఏసీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మమ్మద్ జఫిరుద్దీన్,జిల్లా ఉపాధ్య క్షులు రాజేందర్ అన్నారు.మెదక్ పట్టణంలో ఆటో యూనియన్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడురు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్నపేట నుండి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమస్యల సాధనకై ఇందిరా పార్కు వద్ద చేపట్టే మహాధ ర్నాకు తరలి వెళ్లారు. అలాగే వారు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్ల సమస్యలను జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామ పంచాయతీలలో ఉన్న ఆటో డ్రైవర్ల పరిష్కారాన్ని ప్రభుత్వం తక్షణమే స్పందించి వారు చేస్తున్న డిమాండ్లకు రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పకుండా డ్రైవర్లను ఆదుకునేందుకు తక్షణమే పరిష్కరించాలని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన మాట నెరవేర్చే వరకు ధర్నాలు రాస్తారోకోలు తప్పవని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాబర్,భాయ్ పాండు,రాజాగౌడ్,ఫరూక్ షరీఫ్, ఇమ్రాన్,బిఖ్య,రాకేష్ దాసు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కళావతి భాయి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్7:**
జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల పట్టిక, సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రేరణ సమావేశ మందిరంలో సూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో అందించే సేవలను హెచ్ఎంఐఎస్ పోర్టల్ నందు నమోదు చేసి లక్ష్యాలను సాధించాలని అన్నారు. ప్రణాళిక, కోల్డ్ చైన్ నిర్వహణ, వాక్సిన్ పంపిణి, ఇమ్యూనైజషన్ షెడ్యూల్, ఏఐఎఫ్ఐ పై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ప్రతి గర్భిణీ, చిన్నారిని గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు అందించి, ప్రతి లబ్ధిదారున్ని యు విన్ పోర్టల్ నందు నమోదు చేయాలని, ఖర్చు అయిన వాక్సిన్ ను ఏ విన్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అమలు తీరు మెరుగుపరచి ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అన్నారు. అసంక్రమణ వ్యాధులను అరికట్టుటకు పరీక్షలు, చికిత్సలు మెరుగుగా చేయాలని, మందుల పంపిణి విధానంలో లోపం లేకుండా లబ్ధిదారులకు అందించాలని, ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ డేట్ చేయాలని ఆమె తెలిపారు. అనంతరం డిడిఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నమోదులు చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. చందునాయక్, డా. రామారావు, సిహెచ్ఓ, హెచ్ఇఓ, పిహెచ్ఎన్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడుకి నివాళి మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ :**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నరసంగాపురంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామల లింగమూర్తి చిత్రపటానికి గురువారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ పరామర్శించారు కాంగ్రెస్ పార్టీ మంచి సీనియర్ నాయకుడు కోల్పోవడం చాలా బాధాకరమని కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీఅండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు ఉన్నారు.

## పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం(బోనకల్), నీలగిరి వార్త నవంబర్7:**
ప్రజల అవసరాల మేరకు, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం బోనకల్ మండల కేంద్రంలో పర్యటించి బోనకల్ నుండి ఆళ్లపాడు రోడ్డు వరకు ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్టపరుచు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ కాలం, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా నాణ్యతగా రోడ్డు పనులు చేపట్టాలని, ప్రజల అవసరాలకు తగ్గట్లుగా, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా జిల్లాలో రోడ్ల నిర్మాణం, వెడల్పు, పటిష్టపరిచే కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయ నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కామారెడ్డి సర్వేలో పూర్తి సమాచారం సేకరించాలి

### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
సర్వేలో పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ అన్నారు. గురువారం కామారెడ్డి కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌తో సమావేశం నిర్వహించారు. ఇంటింటి సమగ్ర సర్వేను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అంతకుముందు గర్గుల్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, విక్టర్, ఆర్డీవో రంగనాథ్ రావు, సివిల్‌సప్లయ్ అధికారి రాజేందర్, అసిస్టెంట్ డీపీఆర్వో నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాంమోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ తదితరులున్నారు.

**నీలగిరి వార్త:**



సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు లక్ష్మణ్ ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలనికోరుకుంటున్నాను.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా

**నీలగిరి వార్త:**



నవంబర్ 8 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు పోతుందని కొన్ని రంగాల్లో తన భవిష్యత్తును పణంగా పెట్టి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నాడని ఇలాంటి నాయకుడు దుర్గం తెలంగాణ ప్రజల అదృష్టమని ఉప్పలశ్రీనివాస్‌గుప్తా తెలియజేయడం జరిగింది.

## ఘనంగా కామ్రేడ్ పల్లా కృష్ణారెడ్డి 40వ వర్ధంతి



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని పడమటిపల్లి సిపిఐ సీనియర్ నాయకులు (1959 నుండి1982 వరకు ఏకగ్రీవ సర్పంచ్) పడమటి పల్లి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతలో ఒకరు మాజీ గ్రామ శాఖ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ పల్లా కిష్టారెడ్డి రెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా వారి స్మారక స్థూపానికి,చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు కిన్నెర యాదయ్య,వలమల్ల ఆంజనేయులు, గంగిడి రాంరెడ్డి, శాఖ సహాయ కార్యదర్శిలు కాటం గోవర్ధన్,కడారి నరసింహ,సభ్యులు ఉడుత జం గయ్య, పల్లె కృష్ణయ్య, పల్లె లాలమ్మ, కాటం అంజమ్మ,కడారి వెంకటయ్య, పల్లె యాదయ్య, పల్లె భారీములు,ఇప్పలపల్లి పెద్ద జంగయ్య,ముడి రాజు,కిన్నెర సం జీవ, పల్లా జనార్దన్ రెడ్డి,పల్లా వెంకట్ రెడ్డి,పాత్లవత్ ధర్మ, పల్లా రామచంద్ర రెడ్డి, కావలి బాల్రం బచ్చుగల కృష్ణయ్య,నూనె లక్ష్మయ్య,దాసరి మహేష్,నూనె రమణమ్మ, బొడ్డుపల్లి కొండల్,దాసరి చంద్రయ్య, కాటం లక్ష్మయ్య, పల్లె మున్ని, కాటం భాగ్యమ్మ, ఎండి ఉస్మాన్,తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాదంలో గన్ని బ్యాగులు దగ్ధం

**60 లక్షల నుండి 70 లక్షల వరకు నష్టం**

**పూర్తిగా కాలిపోయిన గన్ని బ్యాగులు ధాన్యం**

**మంటలు ఆర్పిన ఫైర్ ఇంజన్**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని మైనంపల్లి దగ్గర గల సాయి సూర్య ఫార్ బాయిల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రైస్ మిల్లులో బుధవారం రాత్రి రెండు గంటల సమయంలో అగ్ని ప్రమాదం సంభవించినట్లు రైస్ మిల్ పార్ట్నర్స్ దామర కుమార్ ,శీల శ్రీనివాస్, శ్రీనివాసులు తెలిపారు బుధవారం యధావిధిగా మిల్లును మూసివేసి నిద్రిస్తున్నట్లు వారు తెలిపారు .అర్ధరాత్రి సమయంలో అగ్ని ప్రమాదం సంభవించిందని మిల్లులో గల గన్ని బ్యాగులు ధాన్యం పూర్తిగా దగ్ధం అయ్యావని సుమారు 60 లక్షల నుండి 70 లక్షల వరకు నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. వెంటనే ఫైర్ ఇంజన్ కు సమాచారం సకాలంలో ఫైర్ ఇంజన్ మంటలను ఆర్పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిల్లు పార్ట్నర్స్ దామర కుమార్ ,శీల శ్రీనివాస్, శ్రీనివాసులు, ఫైర్ స్టేషన్ ఇన్చార్జి నాగుల్ మీరా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక సాంస్కృతిక విభాగ చైర్మన్‌గా గుండేటి రమేష్

**నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్**

దేవరకొండ నీలగిరి వార్త



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గంలోకి మరొక సారధిని నియామకం చేసినట్లు ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత రాష్ట్ర ఐక్యవేదిక సంస్కృత సాంస్కృతిక విభాగ సారధిగా గుండేటిరమేష్ ను నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ పేర్కొన్నారు గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ కరీంనగర్ కు చెందిన సినీ నేపథ్యం ప్రముఖ జానపద గాయకుడు కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా కొనసాగుతున్న గుండేటి రమేష్ ను తెలంగాణ చేనేత ఐక్యవేదిక సాంస్కృతిక విభాగ సారథిగా నియామకం చేస్తూ నియామక పత్రాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గుండేటి రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనపై పదవిని బాధ్యతను అప్పచెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు రాపో లు వీర మోహన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని తెలంగాణ వ్యాప్తంగా సాం స్కృతిక కార్యక్రమాలతో పద్మశాలిసమాజంచైతన్యంకోసంపనిచేస్తానని తెలిపారు.

## జిల్లా మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన





**జిల్లా న్యాయసేవ సెక్రటరీ న్యాయమూర్తి డి బి. సీతల్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ అనంతగిరిలో ఉన్నటువంటి గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో నిర్వహించిన ర్యాగింగ్ పై అవగహన కార్యక్రమం లో న్యాయమూర్తి డి బి. శితల్ విద్యార్థులనుద్దేశించి మాట్లా డుతూ మిమ్మలిని మీ తల్లిదండ్రులు ఎంతగానో కష్టపడి చదివి స్తున్నారు అందులో గవర్నమెంట్ కళాశాలలో షీటు రావా లంటే ఎంత కష్టపడి ర్యాంకు సాధించారో మీకు తెలుసు మెడి కల్ కళాశాల అనగానే సీనియర్స్ జూనియర్ లని ర్యాగింగ్ చేస్తారు అంటారు కాని ఇందులో మీరు చదువు మీదశ్రద్ధ చూ పుతూ మీరు కాబోయే డాక్టర్ కాబట్టి ర్యాగింగ్ అనేపదము లేకుండా అందరు వీద్యర్థులు మీ ప్రొపెసర్ చెప్పే పాటాలు విని మంచి డాక్టర్స్ లు ఎదిగి పేదవారికి సేవ సేసేవిదంగా ఉండాలి ర్యాగింగ్ పేరుతో లేనిపోనివి చేసుకొని మీకు మీ కుటుంబాని చెడ్డపేరు తెకూడదని జిల్లా న్యాయసేవ సెక్రటరీ డీ బి. పేర్కొన్నారు ఈ కార్యక్రమం లీగలేడ్ న్యాయవాదులు వెం కటేష్ రాము న్యాయవాది అవుటి రాజశేఖర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ మరియు కళాశాల సిబంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్మార్గ మోడీ పాలనను పారదోరాలి



**- 6 గ్యారంటీలను అమలు చేయాలి**

**- పట్టణ మహాసభలో జూలకంటి**

నీలగిరి వార్త /నవంబర్ 7 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ పాలనకు ప్రజలు రాజకీయకంగా చేతన్య వంతులై బుద్ధి చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో వేముల రామిరెడ్డి నగర్, ఎండి మహమూద్ ప్రాంగణంలో పట్టణ 13 వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్ వారికి అప్ప చెపుతూ మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్, ఆదాని అంబానీ, సర్కారు నడుస్తున్నదన్నారు. లక్షల కోట్ల రూపాయలు ప్రజలపై అప్పులుగా ఉంచారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రపంచ ప్రజలందరూ కమ్యూనిస్టు పాలనకు మద్దతు తెలుపుతున్నారని అందులో భాగంగా ఇటీవల కొన్ని దేశంలో జరిగిన ఎన్నికల్లో రుజువు అయిందన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అణిచివేసే దమ్ము, ధైర్యం కేవలం కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలిచ్చి అధికార%శీ% లోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలను విస్మరిస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్న హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు అవుతున్న సంక్షేమ పథకాలలో లోపాలను అరికట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం



కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. మోసి ప్రక్షాళన పేరిట పేదల ఇళ్లను తొలగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ తప్పులను తప్పిపుచ్చుకునేందుకు రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తలగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కార కోసం ఉద్యమాలు చేయాలని కోరారు. గ్రామ వార్డు స్థాయిలో పార్టీ బలోపేత%శీ% కు పాటుపడాలన్నారు. లోపాలను అధిగమించి పార్టీ నిర్మాణాన్ని ప్రతిష్ట చేయాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలన్నారు. సీనియర్ నాయకులు భవాండ్ల పాండు, అరుణ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు విరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి,బంనకంటిద్రోణచారి,ఆయూబ్, ఎండి అంజాద్ తిరుపతి రామ్మూర్తి, పరుశురాములు, వరలక్ష్మి, సీతారాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి బ్రాంచ్‌లో ఉత్తమ సేవలు అందించిన ఏ.ఏ.వోలు



**ఘనంగా బ్రాంచ్‌లో వీడుకోలు సమావేశం**

**సన్మానించి గౌరవించిన బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్**

**బదిలీపై వెళ్తున్న ఏఏవోల ను సన్మానించిన**

**బ్రాంచ్ మేనేజర్ ఏజెంట్లు డివోలు సిబ్బంది**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో అత్యుత్తమ సేవలు అందించి అందరి మన్ననలు పొందిన శంకర్ నాయక్ లచ్చిరాం నాయకులను బ్రాంచ్ ఎప్పటికీ మరిచిపోదని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ అన్నారు.దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో పనిచేస్తున్న ఏ.ఏ.వో లు శంకర్ నాయక్ లచ్చిరాం నాయక్ లు బదిలీపై వెళుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం బ్రాంచ్ లో వీడుకోలు సన్మాన సభ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమని మూడు సంవత్సరాలుగా పనిచేసే అందరి మన్ననలు ఆత్మీయతను చూరగున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ నుండి హైదరాబాద్ డివిజన్ కి వెళ్తున్న ఇరువురిని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ తో సహాఎల్ఐసి సిబ్బంది ఏజెంట్లు డివోలు ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ జనరల్ గాజుల రాజేష్ ,సౌత్ సెంట్రల్ జోన్ కోశాధికారి బుడిగ వెంకటయ్యలు ఏ ఏవోల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ లియాఫీ అధ్యక్షులు సపవట్ నిరంజన్ ,ప్రధాన కార్యదర్శి పల్స శంకరయ్య ,కోశాధికారి నోముల రాములు ,డివిజన్ నాయకులు అహ్మద్ పాషా, జి .మార్కండేయ ,కే బుచ్చిరెడ్డి, అనుపాటి లక్ష్మయ్య, ఎల్లయ్య, రామలింగం, కోశాధికారులు శంకర్ ,బ్రాంచ్ సిబ్బంది శంకర్ నాయక్, లచ్చిరాం నాయక్ ,సేవలను కొనియాడుతూ సన్మానించారు.



## ఇంటింటి సర్వేలో పద్మశాలీలు అని నమోదుచేయించుకోవాలి

**రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ ఆదేశాల మేరకు**

**సగర్వంగా పద్మశాలిని నమోదు చేసుకోవాలి**

**తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సలహాదారుడు**

**సిరిపోతు శ్రీరాములు**



దేవరకొండ నీలగిరి వార్త

కుల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర సర్వే అధికారులు ఇంటింటికి సర్వే చేపడుతున్నట్లు అధికారులకు కుల అనే కాలంలో ప్రతి ఒక్క పద్మశాలి పద్మశాలి అని మాత్రమే తెలియజేయాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సలహాదారులు సిరిపోతు శ్రీరాములు తెలిపారు. గురువారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ కులం ప్రస్తావన వద్ద చేనేత లాంటివి చెప్పవద్దని కేవలం పద్మశాలి అని తెలియ జేయడం ద్వారా పద్మశాలీల జనాభా ఎంత ఉందో స్పష్టంగా ప్రభుత్వానికి తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీలు ఇంటి వద్దకు వచ్చే అధికారులకు కులం ప్రస్తావనలో పద్మశాలి అని తెలియజేయాలని ఆయన మరొకసారి పద్మశాలి సమాజానికి తెలియజేశారు.

## ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానించిన పద్మశాలి సంఘం నాయకులు

**ఈనెల 16న కీర్తిశేషులు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ**

**ముఖ్యఅతిథిగా రావలసిందిగా ఎమ్మెల్యేను కోరిన**

**దేవరకొండ పద్మశాలి సంఘం నాయకులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనం ముందు కీర్తిశేషులు తెలంగాణ ఆవిర్భావ కోసం తొలి ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి బీసీ నాయకుడు పద్మశాలి బాపూజీ గా పిలవబడుతున్న కీర్తిశేషులు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు ప్రతిష్టిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని దేవరకొండ ఎమ్మెల్యే ని ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రాన్ని గురువారం క్యాంప్ కార్యాలయంలో పట్టణ పద్మశాలి సంఘం నాయకులు కలిసి అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు,ఏలే యాదయ్య, పులిజాల శ్రీనివాసులు, గాజుల ఆంజనేయులు, వనం జగదీశ్వర్, ముసిని అంజన్, చేరుపల్లి యల్లయ్య, గాజుల మురళి, మాకం చంద్రమౌళి, వనం యాదయ్య,తదితరులు ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఘనంగా దీపోత్సవాలు

**దేవాలయంలో కొనసాగుతున్న కార్తిక మాస ఉత్సవాలు**

**కార్తీక దీపోత్సవాలలో పాల్గొంటున్న మహిళలు**

**15న దేవాలయంలో కార్తిక మాస సామూహిక వ్రతాలు**

**వ్రతాలలో పాల్గొనే దంపతులు దేవాలయ మేనేజర్ను సంప్రదించాలి**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసంలో భాగంగా తెల్లవారుజామున ఆలయంలో స్వామివారికి అర్చనలు పూజలు నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత, ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్ ,కోశాధికారి చేరిపెల్లి యల్లయ్య జయలక్ష్మి, లు తెలిపారు. గురువారం దేవాలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం మహిళలచే భక్తులచే అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత , ముసిని అంజన్, చేరిపల్లి యల్లయ్యజయలక్ష్మి, మాకం చంద్రమౌళి, రావిరాల రాజరత్నం అరుణ ,పున్న వెంకటేష్ నేత,పురోహితుడు రవి ,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కరపత్రాల ఆవిష్కరణ



మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 8

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగు బెల్లినర్సిరెడ్డి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో గురువారం మండల ఎంఈఓ తండు వెంకటనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది మద్దిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెవెల్ కాంప్లెక్స్ సమావేశం భోజన విరామం సమయంలో వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కరపత్రాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు ఎన్ సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయ మరియు పాఠశాల ఉపాధ్యాయ ని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతనంగా విచ్చేసిన ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ. ఎన్. శ్రావణ్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మంచిర్యాల జిల్లా నుండి కామారెడ్డి జిల్లా అధికారిగా బదిలీపై నూతనంగా విచ్చేసిన ఎలక్ట్రిసిటీ ఎస్ .ఈ . ఎన్. శ్రావణ్ కుమార్ నిన్న కామారెడ్డిలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఎస్. ఈ. ని సన్మానించి, స్వాగతం పలికారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ఎం రాజన్న, జిల్లా కార్యదర్శి సాయ గౌడ్, జేఏసీ చైర్మన్ బ్రహ్మం , డివిజన్ అధ్యక్షులు రఘు కుమార్, లక్ష్మణరావు, ప్రతినిధులు చంద్రకాంత్, రహీం ,కిషన్ తదితరులు హాజరైనారు. గతంలో ఎస్ ఈగా పనిచేసిన రమేష్ కరీంనగర్ జిల్లా ఎస్. ఈ . బదిలీ అయ్యారు.

## ఘనంగా సివి రామన్ జయంతి



నీలగిరివార్త: నవంబర్ 7

సర్ సివి రామన్ జయంతి సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో విద్యార్థులకు మండలస్థాయి పోటీలు నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు విజయ ఆనంద్ రావు ఆధ్వర్యంలో ఎడపల్లి మండల స్థాయిలో ఆయా ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు,రంగోలి పాటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఆయా పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు విజయ ఆనంద్ రావు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరము ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను విజ్ఞాన శాస్త్రంలో ప్రోత్సహించడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు.ఈ మేరకు ఎంఇఓ సాయిలు, పాఠశాల సిబ్బంది విజయ ఆనందరావును శాలువాలతో,పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు హన్మాండ్లు, ఉపాధ్యాయులు సంజీవ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, పాఠశాలసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

నీలగిరివార్త: నవంబర్ 7



నూతనంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కు ఏఐటియుసి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వై. ఓమయ్య, ప్రధాన కార్యదర్శి టి. చక్రపాణిల ఆధ్వర్యంలో నూతనంగా నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన డీఈవో అశోక్ కు పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై చర్చించి ప్రధానంగా ప్రభుత్వం ఈ మధ్యకాలంలో వంటపాత్రలకై విడుదల చేసిన బిల్లును విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూళ్లకు కేటాయింపులు జరపాలని, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇవ్వాలని, కొత్త మెనూ చార్జీలు వచ్చేంతవరకు కార్మికులపై మెనూ ప్రకారం భోజనం చెల్లించడానికి ఒత్తిడి చేయొద్దని డీఈవో దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. పై సమస్యలపై డీఈవో అశోక్ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

## సామాజిక,ఆర్థిక,విద్య,ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా పూర్తి సమాచారాన్ని సేకరించాలి

### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సామాజిక,ఆర్థిక,విద్య,ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా పూర్తి సమాచారాన్ని సేకరించాలనిఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటి సమగ్ర సర్వేను వేగంగా పూర్తి సమాచారం సేకరించాలని, సర్వే లో ఆయా కుటుంబాలు అందించే వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సమాచారం ఉంటేనే అభివృద్ధి ప్రణాళికలు చేపట్టవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రతీ టీమ్ రోజుకు కనీసం 15 గృహాలను సర్వే చేయాలని సూచించారు. జిల్లాలో సర్వే కోసం ఏర్పాటుచేసిన ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్ ల వివరాలను అంతకుముందు కలెక్టర్ వివరించారు. క్షేత్ర స్థాయిలో సమిష్టిగా పనిచేయడం ద్వారా పనులు వేగంగా పూర్తవుతాయని అన్నారు. సర్వేతో పాటు ఆన్లైన్ ఎంట్రీలు కూడా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ప్రతీ చోట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రైతుల సంక్షేమం దృష్ట్యా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతే కాకుండా సన్న వడ్లు కొనుగోలుకు ప్రత్యేక సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు ట్యాబ్ ఎంట్రీలు చేయడం ద్వారా ప్రగతి కనబడుతుందని అన్నారు. సెంటర్ లో కొనుగోళ్లు చేసిన ధాన్యం ను వెంటదివెంట మిల్లులకు రవాణా చేసేందుకు లారీ ట్రాన్స్ పోర్టర్ల యజమానులతో సమావేశం నిర్వహించి తెలియజేయాలని సూచించారు. ధాన్యం నిల్వ చేసేందుకు రైస్ మిల్లర్లకు సహకరించాలని సూచించారు. రైతులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోళ్లు చేపడుతున్నదని తెలిపారు. మండల స్థాయిల్లో తహసీల్దార్లు సెంటర్లను సందర్శించాలని సూచించారు. తొలుత జిల్లాలో కొనుగోలు చేస్తున్న ధాన్యం పంట వివరాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివరిస్తూ, జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో సన్న రకం వడ్లు కొనుగోలుకు 67 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఇప్పటివరకు 4466 మంది రైతుల నుండి 30629 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, లారీల్లో ఆయా రైస్ మిల్లులకు తరలించి, ట్యాబ్ ఎంట్రీ జరుగుతున్నదని తెలిపారు. గోనె సంచులు, ట్రాన్స్పోర్టేషన్, మిల్లర్ల బ్యాంక్ గ్యారంటీ, రైతులకు చెల్లింపులు, తదితర అంశాలపై వివరించారు.

అంతకుముందు కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి సందర్శించారు. రైతులతో ఆయన మాట్లాడారు, రైతులు పంటను ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఇంటింటి సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ తీరును ప్రత్యేక అధికారి, కలెక్టర్లు సందర్శించి, స్టిక్కర్ పై నమోదు చేసిన వివరాలను పరిశీలించారు.

కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని రజిత, స్థానిక తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఇతర అధికారులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేలో కులం పేరు మాదిగ అని నమోదు చేయించుకోవాలి

### ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ

### సగర్వంగా మాదిగ బిడ్డగా నమోదు చేసుకోవాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 7

మునగాల:కుల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర సర్వే అధికారులు ఇంటింటికి సర్వే చేపడుతున్నట్లు అధికారులకు (కులం)అనే కాలంలో ప్రతి ఒక్క మాదిగ, మాదిగ అని మాత్రమే తెలియజేయాలని, ఎం.ఎస్.పి. జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎం.ఎస్.పి. మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,లు తెలిపారు. గురువారం ఆయనపత్రికా ప్రకటనలోవారు మాట్లాడుతూ, కులం ప్రస్తావన వద్ద ఎస్సీ,లాంటివి చెప్పవద్దని కేవలం మాదిగ, అని తెలియజేయడం ద్వారా మాదిగ జాతి జనాభా ఎంత ఉందో స్పష్టంగా ప్రభుత్వానికి తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మాదిగల ఇంటి వద్దకు వచ్చే అధికారులకు కులం ప్రస్తావనలో మాదిగ అని తెలియజేయాలని ఆయన మరొకసారి మాదిగ జాతి సమాజానికి తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుచేస్తుంది

### ప్రభుత్వంపై తప్పుడుఆరోపణలు చేయొద్దు

### మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 7



మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలోనిన్నటి రోజున కలకోవ గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామశాఖ మహాసభలో సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి మాట్లాడిన తీరు ద్వంద వైఖరిగా ఉన్నది, అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండవ చంద్రయ్య అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్, మంత్రివర్గం ప్రభుత్వం ఏర్పడిన పదినెలల నుండి ప్రజలకు హామీఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు సౌకర్యం, ఒకేసారి రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ,రాజీవ్ ఆరోగ్యభీమా కింద పేదలకు కార్పొరేటు వైద్యశాలలో వైద్య ఖర్చులకు పది లక్షల ఆర్థిక సహాయం, విద్యా పరంగా మండలానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్, 20 రోజులకు ముందు నుండే ఐకెపి సెంటర్లు ప్రారంభించి సిద్ధం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన, 10 సంవత్సరాల కాలంలో బి.ఆర్.ఎస్. ప్రభుత్వం మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్లఅప్పుల రాష్ట్రంగా చేసిన ఆనాటి ప్రభుత్వానికి ఇదే కమ్యూనిస్టు పార్టీలు అవకాశవాదుల పొత్తుగా కొనసాగి పబ్బము గడుపుకునే సిపిఎం పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై అప్పుడే ద్వంద వైఖరిగా మాట్లాడటం సరైన విధానం, కాదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య కోరారు, ముఖ్యంగా కలకోవ గ్రామంలో వరి ధాన్య వ్యాపారం చేసేది నీ సిపిఎం పార్టీ సభ్యుడు రైతులను అనేక రకాలుగా మోసం చేస్తూ దగాచేస్తూ వడ్లను రోడ్డు మీద పోయించి మట్టి ఉన్నదని నిమ్ము శాతం ఎక్కువ ఉన్నదని రైతులని దగా చేస్తున్న నీ పార్టీ సభ్యుడు అలాంటి దగాకోరు వ్యాపారస్తుడికి మీనీతివాక్యాలు అక్కడ చెప్పురి,కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ సమర్థవంతంగా సంపూర్ణంగా అమలు చేస్తారు, త్వరలో ఈ నెలాఖరు వరకు రైతు భరోసా కూడా మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది సిపిఎం పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి చేస్తున్న ఆరోపణలనిఖండిస్తున్నాను,అని ఈసందర్భంగా ఓ ప్రకటనలో కోరారు.

## నిర్ణీత గడువులోపు ఇంటింటి సర్వేను పూర్తి చేయాలి

### అధికారుల సమీక్ష సమావేశంలో ప్రత్యేక అధికారి డాక్టర్ శరత్



నీలగిరివార్త: నవంబర్ 7

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ. శరత్ సూచించారు. స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన జిల్లా అధికారులతో సమావేశమై ఇంటింటి సర్వే ప్రగతిని సమీక్షించారు. ప్రతి నివాస గృహాన్ని ఎన్యూమరేటర్లు సందర్శించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో పక్కాగా కుటుంబ వివరాలు సేకరించేలా చూడాలన్నారు. సర్వే ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, తప్పిదాలకు తావు లేకుండా నిర్ణీత కాల వ్యవధిలోపే సర్వే పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. ఒక్కో ఎన్యూమరేటర్ ప్రతిరోజూ సగటున 15 ఇళ్లను సందర్శించి సర్వే ద్వారా వివరాలను సేకరించేలా చూడాలన్నారు. ఇంటింటి సర్వే, ఆన్లైన్ లో వివరాల నమోదు ప్రక్రియలను ఏకకాలంలో సమాంతరంగా చేపట్టాలని అన్నారు. వివరాల సేకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము.. కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ., హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, ఈ నెల 9 నుంచి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ కోసం అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశామని, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను అన్నివిధాలుగా సన్నద్ధం చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నివాస గృహాల సంఖ్యకు అనుగుణంగా 3247 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసి, అంతే సంఖ్యలో ఎన్యూమరేటర్లను నియమించామని, పర్యవేక్షణ కోసం 356 మంది సూపర్వైజర్లను నియమించామని వివరించారు. నిర్దిష్ట గడువులోపు సర్వే ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రత్యేక అధికారి వెంట ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం రాజేశ్వర్, డీసీఓ శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగూరావు తదితరులు ఉన్నారు.



## పోగొట్టుకున్న ఫోన్‌ను సీ.ఈ. ఐ.ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ

### బాధితునికి అందించిన ఎస్ఐ లక్ష్మీనరసయ్య



నీలగిరి వార్త పాలకీడు

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రానికి చెందిన కొండ సురేష్ తండ్రి అచ్చయ్య నెలరోజుల క్రితం అతని మొబైల్ ఫోను పోగొట్టుకున్నాడు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్థానిక పాలకవీడు ఎస్సై లక్ష్మినరసయ్య సి.ఈ.ఐ. ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ ని రికవరీ చేసి బాధితుడు సురేష్ కి అందజేశారు.అనంతరం ఎస్.ఐ. లక్ష్మి నరసయ్యకి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు,

## రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నిజాంబాద్ నీలకంఠేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ కొవూరి జగన్ గుప్తా

నీలగిరి వార్త



నిజాంబాద్ పట్టణంలో ఈరోజు నీలకంటేశ్వర ఆలయ మాజీ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోవూరి జగన్ గుప్తా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జగన్ గుప్తా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇస్తాడని తెలియజేయడం జరిగింది.

## రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ టోర్నీకి విజయ్ విద్యార్థులు



నీలగిరివార్త: నవంబర్ 7

తెలంగాణ రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు విజయ్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ వి. ప్రభాదేవి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల వేల్పూర్ లో నిర్వహించిన అండర్ 14 జిల్లా స్థాయి టోర్నమెంట్ లో విజయ్ హై స్కూల్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన బాల బాలికల జట్లు మూడో స్థానం సాధించి బ్రాంజ్ మెడలను అందుకున్నారు. అయితే ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో శివదత్త, అక్షిత, హరిణి, ఆరాధ్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విజయ్ విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ అమృతలత క్రీడాకారులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ మెరుగైన ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.